

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024




# పర్యావరణాన్ని చెరపట్టి ఇసుక దోచేస్తున్నారు

* జిల్లాలవారీగా ఇసుక దోచేస్తున్నవారి వివరాలతో నివేదిక సిద్ధం చేయండి
* పార్టీ నాయకులకు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశం



శతఘ్ని న్యూస్: 'వైసీపీ పాలకులకు ప్రజా క్షేమం, పాలన అనేవి ఏనాడూ పట్టలేదు. వనరులను దోచుకోవడమే ధ్యాస. పాలన మొదలుపెట్టిన తొలి నెలలోనే ఇసుక దోపిడీ కోసమే భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని కేంద్ర ప్రభుత్వం కూడా హైకోర్టుకు తెలిపిందంటే... వైసీపీ దుర్మార్గం ఏ స్థాయిలో ఉందో ప్రజలందరికీ తెలియచెప్పాలి' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయన్నారు. ఇసుక దోపిడీపై శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం మధ్యాహ్నం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా ఇసుక అక్రమ తవ్వకాలపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు, నదీ తీరాల వెంబడి భారీ యంత్రాలతో చేస్తున్న దోపిడీ గురించి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. గుంటూరు జిల్లాలో కృష్ణా నదిలో అడ్డగోలుగా తవ్వేయడం వల్ల ఆ గుంతల్లో పడి సుమారు 26 మంది దుర్మరణం పాలయ్యారని తెలిపారు. అదే విధంగా పెదకూరపాడు నియోజకవర్గంలో విలేకరి శ్రీ పరమేశ్వర రావుపై ఇసుక మాఫియా దాడిని తెలియచేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "పర్యావరణం అనేది పట్టించుకోని పాలన నడుస్తోంది. పర్యావరణాన్ని చెరబట్టి ఇసుకను దోచేస్తున్నారు. ఈ అక్రమాలకు అధికార యంత్రాంగం అడ్డు చెప్పకుండా మిన్నకుండి పోతుంది. ఇలా మౌనంగా ఉంటే అధికారులు కూడా ఇందుకు సంబంధించిన కేసుల్లో బాధ్యులవుతారు. ఇసుక, మద్యం, గనుల్లోని అక్రమార్జనతోనే వైసీపీ ఎన్నికలకు వెళ్లబోతోంది. జిల్లాలవారీగా ఉన్న ఇసుక రీచులు, అక్రమ రీచులు, దోపిడీదారుల వివరాలను సేకరించి నివేదిక సిద్ధం చేయండి. పాలకుల దోపిడీని ప్రజల ముందుంచాలి. అక్రమాలను వెలుగులోకి తెస్తున్నవారిపై దాడి చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి. విలేకరి శ్రీ పరమేశ్వరరావుపై దాడి అప్రజాస్వామికం" అన్నారు.

## లోకం మాధవి సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం, జనసేన పార్టీ ఇంచార్జ్ లోకం మాధవి జన్మదిన వేడుకలు భోగాపురంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం అత్యంత వైభవంగా జరిగాయి. ఉమ్మడి విజయనగరం జిల్లాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని నెల్లిమర్ల నియోజకవర్గం నాలుగు మండలాల నుండి సుమారు 200 కుటుంబాలను లోకం మాధవి కండువ కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీని ఇంటికి పంపించడం తధ్యమని, జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి నెల్లిమర్లలో నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాను ఎగరవేయడం తధ్యమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె జన్మదిన సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## కక్ష సాధింపు చర్యలు తిరిగి అనుభవించడానికి సిద్ధంగా ఉండాలి: పితాని బాలకృష్ణ



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం, స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో రాష్ట్ర జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జి పితాని బాలకృష్ణ గురువారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలను అనగదొక్కడానికి చేస్తున్న కక్ష సాధింపు చర్యలు తిరిగి అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని పితాని బాలకృష్ణ అన్నారు. 10 కిలోమీటర్లు దూరాన్ని కూడా హెలికాప్టర్ లో ప్రయాణించే జగన్మోనరెడ్డి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటనను అడ్డుకోవడానికి హెలికాప్టర్ లాండింగ్ కు అనుమతి నిరాకరించడంపై బాలకృష్ణ మండిపడ్డారు. ఈ విధమైన కక్ష్య సాధింపు చర్యలలో పాలు పంచుకుంటున్న అధికార పార్టీ నాయకులతో పాటు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలి హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి లు అధికారంలోకి రావడం ఖాయం. మతిభ్రమించి అభద్రతాభావం తో పిచ్చిచేస్టులు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి కుట్రలకు తగిన సమాధానం మాప్రభుత్వంలో తగిన బుద్ధి చెబుతాం. జగన్మోహన్ రెడ్డి చెంప దెబ్బలు, చెప్పు దెబ్బలు తినడం ఖాయమని పితాని ఘాటుగా హెచ్చరించారు.

## వైసీపీ పార్టీ నుంచి జనసేనలో 52 కుటుంబాల చేరిక



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, చింతూరు మండలం లచ్చిగూడెం పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఉయిక వెంకటేష్ తీగల రవి కొవ్వాసి బాబురావు ఆధ్వర్యంలో వైసిపి పార్టీ నుండి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి 52 కుటుంబాలు జాయిన్ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతూరు మండల పార్టీ అధ్యక్షులు మడివి రాజు పాల్గొని వారిని కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం మడివి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిస్కారమే ధ్యేయంగా పార్టీ సిద్ధాంతాలు మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు చిలకం కన్నారావు సుబ్బారావు వీరమహిళ తీగల కవిత, నాగార్జున ఉయక నాగేశ్వరావు సంతోష్ కిరణ్ రంగయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం, మదనపల్లి మండలం, కొత్తపల్లి గ్రామంలో నాదెండ్ల విద్యా సాగర్ నివాసంలో గురువారం జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మరియు రాటకొండ మధుబాబు, బాలు స్వామి, నవీన్ చౌదరి, సుధాకర్ నాయుడు, యాలగిరి దొరస్వామి నాయుడు, జనసేన పార్టీ రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర పలువురు రాజకీయ ప్రముఖులు కలిశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మరియు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో ప్రస్తుత రాజకీయాల గురించి మరియు రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చర్చించడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024







## జనసేనలో చేరిన యువత



శతఘ్ని న్యూస్: ఉరవకొండ, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై ఉరవకొండలో పలువురు యువత జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ క్రమంలోనే తాజాగా ఉరవకొండ నియోజకవర్గం చాబల, హోతురు, ప్యాపిలి గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకి చెందిన యువత జనసేన తీర్థం పుచ్చుకున్నారు. గురువారం ఉరవకొండ కేంద్రంలోని జనసేన కార్యాలయంలో నరేంద్ర ఆధ్వర్యంలో ఇంచార్జి గౌతమ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌతమ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థి విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. మీకు అన్నివేళలా తాను అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తారని పేర్కొన్నారు.

* వజ్రకరూరు మండల అధ్యక్షులు కేశవ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాల్లో పర్యటిస్తామని తెలియచేశారు
* ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీకోసం సమిష్టిగా పనిచేయాలని కోరారు.
* చాబాల నరేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, వజ్రకరూరు మండల అధ్యక్షులు ఆచనాల కేశవ, జనసేన నాయకులు రాజేష్, హరి శంకర్ నాయక్, సూర్యనాయక్, మణికుమార్, సోము, వంశీ, మనోహర్, భీమేష్, మహేష్ హరున్, రాజేష్, హరి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి



శతఘ్ని న్యూస్: నందిగామ, చందర్లపాడు మండల అధ్యక్షుడు ఆహ్వానం మేరకు, కాసరబాద గ్రామంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొనడం జరిగింది. చందర్లపాడు మండలంలోని కాసరబాద గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి, నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవిని శాలువాతో సత్కరించి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సానబోయిన వీరభద్రరావుని సత్కరించిన పితాని




శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణకు గోదావరి జోన్ కమిటీలో ముమ్మిడివరం నియోజకవర్గం నుండి గేదెల్లంక గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు సానబోయిన వీరభద్రరావుని రాష్ట్ర జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ అభినందించి, సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), దూడల స్వామి, పితాని రాజు, వంగా సీతారాం, గాలిదేవర రాము, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ భవనం భూమి పూజకు హాజరైన యల్లటూరు




శతఘ్ని న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతిలో రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నూతన క్షత్రియ భవనం భూమి పూజకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

## శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం మరియు జనసేన పిలుపు

శతఘ్ని న్యూస్: విజయనగరం, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు, గజపతినగరం నియోజకవర్గం, గంట్యాడ మండలం, గంట్యాడ గ్రామం కెపిఎన్ బీఈడీ కళాశాల మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని టిడిపి ఇన్చార్జి క్.ఎ.నాయుడు, జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రాపు సురేష్ పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు నాయకులు, జనసైనికులు వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేస్తారని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన, మండల అధ్యక్షులు భాస్కర్ నాయుడు, వంశీ, కొండపల్లి పైడితల్లి నాయుడు, రొంగలి కృష్ణ, అల్లు చాణిక్య, వేమలి చైత్యన బాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మన్నూరులో జనంలో జనసేన

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట మండలంలో జనంలో జనసేన కార్యక్రమం మన్నూరులో జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆదేశాల మేరకు జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేన నాయకులు పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, ఆకుల చలపతి, హరి, శంకర్ రాజు, సుబ్రమణ్యం రాజు, రాజేష్ వర్మ, సుబ్బయ్య, వెంకటేషు, నారాయణ, సతీష్, భరత్, తేజ, పెంచలయ్య, మారుతి, చిన్న ఓబులేసు, కుమార్, వీరమహిళలు సుజాత, హేమ, సావిత్రి, సుప్రియ, జయంతి, రత్నమ్మ, మీనాక్షి, సుబ్బలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం





శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024

## క్షతగాత్రులను పరామర్శించిన చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, దొరమామిడి నుంచి జంగారెడ్డిగూడెం వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఉదయం 8 గంటల సమయంలో జంగారెడ్డిగూడెం హైవే వద్ద లారీ బస్ ను ఢీ కొట్టింది. సమాచారం తెలుసుకున్న పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి చిర్రి బాలరాజు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రమాదబాధితులను పరామర్శించి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారని, 27 మందికి గాయాలు అయ్యాయని, ఇరువురు పరిస్థితి సీరియస్ గా ఉందని, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, అత్యవసర వైద్యం అవసరమైన వారిని ఏలూరు ఆసుపత్రికి తరలించాలని అధికారులను కోరడం జరిగింది.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న రామదాస్ చౌదరి



శతఘ్ని న్యూస్: మదనపల్లి మండలంలో గంగమ్మ గుడి దగ్గర శ్రీ కోదండ రామాలయంలో సీతా, రామ, లక్ష్మణ మరియు ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మరియు నాదెండ్ల విద్యా సాగర్ పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకొని స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో గుడి పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన లలితాదేవి చారిటబుల్ ట్రస్టు



శతఘ్ని న్యూస్: అవనిగడ్డ, సోమవారం రాత్రి వసుమట్ల కాలనీలో జరిగిన అగ్నిప్రమాదం గురించి తెలుసుకుని లలితాదేవి చారిటబుల్ ట్రస్టు తరపున ట్రస్టీ అయిన ముమ్మారెడ్డి కృష్ణారావు బాధితుల కుటుంబాలకు వంట సామాగ్రి, దుప్పట్లు, చీరలు, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీ బొప్పన భాను, పులిగడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు మండలి ఉదయ్, వార్డు సభ్యులు అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి భార్గవ, కమతం నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలి

శతఘ్ని న్యూస్: పాలకొండ, నగర పంచాయతీ 20వ వార్డు పరిధి తెలుకవాని చెరువు గట్టుపై తాత్కాలికం పేరుతో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డును తరలించాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మూడు వార్డు ప్రజలు ర్యాలీగా నగర పంచాయతీ కార్యాలయానికి వెళ్లి కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు గంటా సంతోష్, సిఐటియు నాయకులు దావల రమణ, బిజెపి పట్టణ అధ్యక్షులు కారేపు చిట్టిబాబు, ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ పరమేశ్వరరావు మీద దాడిని ఖండించిన వబ్బిన సన్యాసి నాయుడు



శతఘ్ని న్యూస్: శృంగవరపుకోట, వైసీపీ గొడ్డలి పార్టీ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలి. పల్నాడు జిల్లా అమరావతి మండలం మల్లాది గ్రామంలో ఇసుక అక్రమ రవాణాను బయట పెట్టిన అమరావతి ఈనాడు దినపత్రిక విలేకరి పరమేశ్వరరావు మీద దాడి చేసిన జైలు పార్టీ వారిని వెంటనే అరెస్టు చేయాలని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షులు వబ్బిన సన్యాసి నాయుడు డిమాండ్ చేశారు. వైయస్ రాజశేఖర రెడ్డి, జగన్ లు ఇద్దరూ జర్నలిస్ట్ మీద నల్ల చట్టాలు తీసుకుని రావడం సిగ్గుచేటన్నారు. పల్నాడు ఎస్.పి.రవి శంకర్ రెడ్డి నిర్లక్ష్యంగా ఉన్నందున మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, జర్నలిస్ట్ ల మీద, జనసేన, బిజెపి నాయకులు మీద దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డి పార్టీ కార్యకర్తగా జగన్ భజన చేయడం పోలీసు వ్యవస్థకు సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం మీద జర్నలిస్ట్ సంఘాల చేసే పోరాటాలకు కాపు సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వబ్బిన సన్యాసి నాయుడు ప్రకటించారు.

## వైసిపి నిర్లక్ష్యం వలన రాచుపూడి ఆదిత్య ప్రాణం బలి: కనపర్తి మనోజ్




శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, టంగుటూరు మండలం, సూరారెడ్డి పాలెం పంచాయతీలో జరిగిన అవినీతిని జనసేన పార్టీ నాయకులు వెలుగులోకి తీసుకుని వచ్చారు. 25 సంవత్సరాల కాలం నాటి మంచినీటి నేలబావి ప్రజలకు ప్రమాదకరంగా ఉంది, గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులు దృష్టికి నాయకుల దృష్టికి తీసుకువచ్చిన నిర్లక్ష్యంగా పట్టీపట్టనట్లుగా వ్యవహరించారు. ఇటీవల కాలంలో రాచుపూడి ఆదిత్య ప్రమాదవశాత్తు జారిపడి బావిలో పడటం వల్ల ప్రాణాలు కోల్పోయాడు. ఈరోజుకి కూడా అధికారులు ఆ బావిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా సూరారెడ్డిపాలెంలో జగనన్న కాలనీలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇసుక వాటర్ పైపులైన్లు రోడ్ల పేరుతో లక్షల్లో వైసిపి నాయకులు అవినీతి చేసి దోచుకున్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా కట్టించకుండా అమాయకులను మోసం చేశారు. ఈరోజు ఆ జగనన్న కాలనీలో పచ్చని చిల్లచెట్లతో నిండి ఉంది, ఇప్పటికైనా అధికారులు మరియు వైసిపి నాయకులు మేలుకొని ప్రమాదకరంగా ఉన్న నేలబావిని ఇనుప జల్లేడుతో బిగించి ప్రజలకు ప్రమాదం జరగకుండా చూడాలి. రోడ్డు వెడల్పులో భాగంగా స్కూళ్లని పడవేసి ఇప్పటివరకు మరల నిర్మించలేదు, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వైసిపి ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు కట్టించాలని కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండలం జనసేన పార్టీ నాయకులు అత్యాల సురేష్ బాబు (ప్రధాన కార్యదర్శి), వరికూటి చిరంజీవి (కార్యదర్శి), సనగర రాజేష్ (ప్రధాన కార్యదర్శి), రాచూరి అవినాష్, పాలపర్తి వేణు, దేవరపల్లి రోశయ్య, చాట్ల అజయ్ బాబు, ఇత్తడి కోటయ్య, సలగాల సుధాకర్, మెత్తార్ల శేఖర్, గర్నెపూడి కిషోర్, అత్యాల సుమంత్, అత్యాల బుజ్జి మొదలైన టంగుటూరు సూరారెడ్డిపాలెం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024


## హరి కుటుంబానికి అండగా జనసేన



శతఘ్ని న్యూస్: పీలేరు మండలంలో, చెరువు ముందర పల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనసేన పీలేరు మండల నాయకులు కిడ్నీ డయాలసిస్ జరుగుతున్న హరి కుటుంబానికి జిల్లా కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో ప్రతి నెల నిత్యావసర సరుకులు అందిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా 50కేజీల బియ్యం మరియు నెలకి సరిపడా నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కలప రవి మాట్లాడుతూ ఇందులో భాగంగా ప్రమాదవశాత్తు తన ఎడమ చేతిని కోల్పోయిన కుమార్ కి అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి పింఛన్ వచ్చేలా కృషి చేస్తామని తెలియచేయడం జరిగింది. అలానే గ్రామంలో అన్యాక్రాంతం అయిన ఎస్సీ అసైన్డ్ భూములని జనసేన – తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం రాగానే హక్కు దారులకు పట్టాలు అందించేలా కృషి చేస్తామని తెలియచేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలప రవి, మండల అధ్యక్షులు వల్లెపు మోహన్ కృష్ణ, ఉప అధ్యక్షులు గురు మోహన్, ప్రధాన కార్యదర్శి గజేంద్ర, కార్యదర్శి నవీన్, జనసేన నాయకులు హరీష్, కాపు యువసేన అధ్యక్షులు అండే సురేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## అల్లూరి రామ్మోహన్ రావును పరామర్శించిన అమ్మిశెట్టి వాసు



శతఘ్ని న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గం కృష్ణలంకలో రాధా రంగా మిత్రమండలి సభ్యులు, సీనియర్ రాజకీయ నాయకులు అల్లూరి రామ్మోహన్ రావు సతీమణి శ్రీమతి అల్లూరి శ్రీదేవి ఇటీవల కాలం చేయగా గురువారం వారిని మరియు వారి కుటుంబ సభ్యులను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు కలిసి పరామర్శించడం జరిగింది.

## రాష్ట్రంలో రౌడీ గూండా పాలన సాగుతోంది: మలిశెట్టి వెంకటరమణ

శతఘ్ని న్యూస్: రాజంపేట, వైసిపి పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో రౌడీ, గూండా పాలన సాగుతుందని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన ఇండేన్ గ్యాస్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి తమ అధినేత పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటనకు సెల్ టవర్ సాకు చూపి పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి గానీ, వైసిపి మంత్రులకు గాని ఏనాడు సెల్ టవర్లు అడ్డు రాలేదా అని ప్రశ్నించారు.అధికార పార్టీకి ఒక న్యాయము, ప్రతిపక్షాలకు మరొక న్యాయమా అని మండిపడ్డారు. జనసేన–టిడిపి కూటమికి ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓటమి భయంతోనే తమ నాయకుడి పర్యటనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది తాము అధికారంలోకి వస్తామని, దౌర్జన్య, నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భాస్కర పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు, గోపి, చౌడయ్య, వీరయ్య ఆచారి, కిషోర్, జనసేన వీర మహిళలు శిరీష, మాధవి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: నూజివీడు నియోజకవర్గం, కాట్రెనిపాడు గ్రామంలో భారీ ర్యాలీతో జనసేన పార్టీ దిమ్మ అవిష్కరణ నిర్వహించడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణిబాబు సమక్షంలో భారీగా వైసీపీ నుండి అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి స్థానిక యువత జనసేనలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాశం నాగబాబు, పసుపులేటి సందీప్, మొగల్ల వినయ్, అభిలాష్, జక్కుల లక్ష్మి, ఇనగంటి నాగమణి, తోట వెంకట్రావు, ఏనుగుల చక్రి, గొల్లపల్లి శ్రీకాంత్, షేక్ ఇమ్రాన్, మిరియాల సత్యనారాయణ, చేబత్తిన విజయ్, గిరి గోపి, తిరుమలశెట్టి అనిల్, రుత్విక్, రాజశేఖర్, టీడీపి మండల నాయకులు కందుల పిచ్చయ్య, మామిడిశెట్టి గిరిబాబు, రాపర్ల ప్రతాప్, గ్రామ టీడీపీ–జనసేన నాయకులు భారీగా పాల్గొన్నారు.



## గొల్లపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, తాటిపాక గ్రామంలో టిడిపి ఇంచార్జ్ గొల్లపల్లి సూర్యారావు పుట్టినరోజు శుభ సందర్భంగా కలిసి రాజోలు జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, ఎంపిపి మేడిచర్ల సత్యావాణి రాము, వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనందరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి గుబ్బల రవి కిరణ్, రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాసరావు, మలికిపురం మండల అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబు, ఎంపీటీసీ శివ జ్యోతి సుబ్రహ్మణ్యం, బోణం సాయి, విప్పర్తి సాయిబాబు, అన్నపూర్ణ, ఉపాధ్యక్షులు ఉల్లంపర్తి దర్శి, మండల కార్యదర్శి పవన్, వీరా వెంకట్, రేఖడి సత్యనారాయణ, మండేలా శ్రీనివాస్, ఉలిశెట్టి లక్ష్మణ్, కోళ్ళ బాబీ, రేఖపల్లి శ్రీనివాస్, పోలిశెట్టి గణేష్, గుండాబత్తుల శ్రీనివాస్, సుధా మోహన్ రంగ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## రోడ్ నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించిన చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం: బుట్టాయి గూడెం మండలం, దొరమామిడి నుంచి బుట్టాయి గూడెం రోడ్ దుస్థితిపై కొద్దీ నెలల క్రితం చేసినట్టు వంటి పాదయాత్రతో అధికారులు, అధికార నాయకులు కదిలి పోస్తున్నటువంటి రోడ్డు, రోడ్డు నాణ్యతను గురువారం పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి చిర్రి బాలరాజు పరిశీలించారు. సమస్య ఏదైనా ఎంతటిదైనా జనసేన పార్టీ స్టాండ్ తీసుకుంటేనే సమస్య పరిష్కారమవుతుందని అన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024





## శ్రీశ్రీశ్రీ దేవి గౌరి శంకరుల రథోత్సవంలో పాల్గొన్న బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ రథోత్సవ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ గౌరీశంకరుల రథోత్సవ కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీరంగపట్నం ఆడపడుచులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పట్టు చీర & తాంబూలం సమర్పించిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు, మహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. అనంతరం రథోత్సవంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఇతర జనసేన, తెలుగుదేశం నాయకులతో కలిసి స్వామి వారి రథాన్ని ముందుకు కదిలించడం జరిగింది. అమ్మ వారి సారి కార్యక్రమంలో పాల్గొన్న ఆడపడుచులు అందరికీ బొట్టు పెట్టు 1000 మందికి జాకెట్ ముక్కలు పెట్టిన బత్తుల. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.










## శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న తోట పవన్ కుమార్



శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం, సీతానగరం శెట్టిబలిజల పేటలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ 8 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నసమారాధన కార్యక్రమంలో పాలొని అమ్మవారిని దర్శించి తీర్ధప్రసాదములు స్వీకరించిన జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## నెల్లూరు నియోజకవర్గ జనసేనలో చేరిన యువత

శతఘ్ని న్యూస్: నెల్లూరు రూరల్: యువ జనసైనికుడు ప్రసన్న ఆధ్వర్యంలో దాదాపుగా 20 మంది యువత జనసేనలో చేరారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి కార్యాలయంలో జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత అంతా కూడా పవన్ కళ్యాణ్ గారు వెంట నడిచేందుకు సిద్ధంగా ఉంది. జిల్లాలో వైఎస్ఆర్సిపి నాయకులంతా పారిపోతున్నారు. జిల్లాలో పదికి పది సాధించిన వైఎస్ఆర్సిపి అడ్రస్ లేకుండా పోతుంది. పవన్ కళ్యాణ్ గారి అభిమానులు అందరూ కూడా కార్యకర్తలుగా మారి జనసేనను పవన్ కళ్యాణ్ గారిని గెలిపించుకునేందుకు ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో సిద్ధపడ్డారని తెలిపారు. ప్రత్యక్షంగా జరుగుతున్న దోపిడీ చూస్తూ.. చదువుకున్న యువతకి ఉద్యోగాలు ఇవ్వలేని ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు యువత అంతా కూడా సిద్ధంగా ఉంది. రేపటి తరం జనసేనదే వారి భవిష్యత్తు కాపాడగలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ గారు ఒక్కడే అని తెలుసుకున్నారు. మిత్రపక్షమైన తెలుగుదేశంతో కలిసి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, సిద్ధు, రాజేష్, దిలీప్, లోకేష్, దినేష్, అనుదీప్, ప్రేమ్, కిషోర్ తదితరులు చేరారు.




## సీతానగరంలో జనం కోసం జనసేన మహాపాదయాత్ర





శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్దాంతాలు ప్రజలకు చేరువచేస్తూ... సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ... ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్న ఈ దుర్మార్గపు దుష్ట వైస్సార్సీపీని తరిమికొట్టి ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన తరువాతి తరాల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చుకోవడానికి ఒక్కసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వాలని.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి మన బత్తుల బలరామకృష్ణగారిని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థిస్తూ జనసేన పార్టీ కరపత్రం, బ్యాడ్జ్, కీచైన్ అందజేసిన నా సేన కోసం నా వంతు కమిటీ సభ్యురాలు శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, యువజన నాయకులు తోట పవన్ కుమార్, వీరమహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి తోట ప్రత్యూష దేవి.. ఈ కార్యక్రమంలో జనసేన- తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## మదనపల్లెలో జనసేన-టీడీపీల ఉమ్మడి ప్రచారం 60వ రోజు




శతఘ్ని న్యూస్: మదనపల్లె: 60వ రోజు జనసేన పార్టీ ప్రచారంలో భాగంగా నిమ్మనపల్లి సర్కిల్ నుండి ఏ డి ఎస్ రోడ్ పరిసర ప్రాంతాలలో ప్రచారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు నా సేన నా వంతు రాష్ట్ర కమిటీ మెంబర్ శ్రీమతి దారం అనిత ఆధ్వర్యంలో వీరమహిళలు రూప ప్రభావతి మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్, కొణిదెల శంకర్ బాబు కోటకొండ చంద్రశేఖర్, ఆకుల శంకర, అశ్వత్ రాయల్, ధరణి కుమార్ రాయల్, జనసేన సోను, సుప్రీం హర్ష, యాసీన్, నవాజ్, బహదూర్, చంద్రశేఖర్ గట్టుపల్లి శేఖర్ గంగాధర్ యాసిన్ గణేష్ తదితరులు పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024




## కాకినాడ సిటి ఆధ్వర్యంలో యుద్ధానికి మేము సిద్ధమే

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో సిటీ సహాయ కార్యదర్శి వాడ్రేవు లోవరాజు ఆధ్వర్యంలో డైరీ ఫారం జంక్షన్ ప్రాంతంలో పల్లంరాజు నగర్ రోడ్ నెంబర్ వన్ కరెంటు బిల్లులు పెంచిన జగన్ ప్రభుత్వంపై యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ కరెంటు చార్జీలను మరింతపెంచి ప్రజలను పట్టిపీడించేందుకు సిద్ధమని, కరెంటు బిల్లులు సాకు చూపెట్టి పధకాలు ఎగేయడానికి సిద్ధమనీ జగన్మోహన్ రెడ్డి నిస్సిగ్గుగా చెపుతున్నాడనీ అలాగే ఎన్నికలంటే యుద్ధమంటున్నాడనీ, ఇలాంటి మనిషిని ఎందుకు ఎన్నుకున్నామా అని ప్రజలు చింతిస్తున్నారనారు. డబ్బు దర్పం ఉంది కనుక ఎక్కడపడితే అక్కడ హోర్డింగులు పెట్టుకున్నారనీ పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో జనసేన పార్టీ కూడా సిద్ధం అంటున్నామనీ కాకినాడలో ద్వారంపూడిని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని దించేదుకు మాకుతోడుగా ప్రజలు కూడా సిద్ధం అంటున్నారనీ ఈప్రాంతంలోని అన్ని సామాజిక వర్గాలుకూడా వీళ్ళని గద్దెదించడానికి మేము సిద్ధం అంటున్నారనీ ప్రజల సమస్యలు తీర్చడానికి జనసేనపార్టీ కూడా సిద్ధం అని నినందించారు. రానున్న రోజుల్లో జనసేన తెలుగుదేశంల ప్రభుత్వం కరెంటు బిల్లులు పెంచవని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమ్యుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ, అట్ల సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జనసేన నాయకులు శ్రీమన్నారాయణ, ఆకుల శ్రీనివాసు, సుంకర సురేష్, మండపాక దుర్గాప్రసాద్, పెద్దిరెడ్డి ఉదయభాస్కర్, కంటా రవిశంకర్, ముత్యాల దుర్గాప్రసాద్, షమీరు, దారపు సతీష్, మావులూరు సురేష్, పాలిక శివ, పెద్దిరెడ్డి రాజేష్, బసవడి నాగబాబు, సతీష్ కుమార్, వీర మహిళలు దారపు శిరీష, మిర్యాల హైమావతి, బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్, దీప్తి, మూర్త, మాలతి, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యుని కుటుంబానికి అండగా జనసేన



శతఘ్ని న్యూస్: గోపాలపురం: గత వారం తీవ్ర అనారోగ్య పరిస్థితుల కారణంగా మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడైన కోలా శ్రీనివాసరావు భార్య ఆదిలక్ష్మి మరియు కుటుంబ సభ్యులకు 10/02/24 వ తేదిన గోపాలపురం గ్రామంలో జనసేన పార్టీ తరపున 10,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి వున్నారు. ఆపదలో ఉన్నవారికి, కష్టాల్లో ఉన్నవారికి చేయూత ఇవ్వాలని మా పార్టీ మరియు మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి యొక్క ఆలోచనలో భాగంగా ఈ కుటుంబాన్ని దర్శించి ఓదార్చి ఈ ఆర్థిక సహాయం చేశారు. గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ దొడ్డిగర్ల సువర్ణరాజు ద్వారా ఈ డబ్బులు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి, గ్రామ అధ్యక్షులు వడ్డీ రామలీల, వీరమహిళ శాంతి మరియు జనసేన పార్టీ నాయకులు నరేంద్ర, సీతారాం, మణికంఠ, మల్లేశ్వరరావు, సబ్బిత శ్రీను మరియు ఉదయ్ ప్రకాష్, సీతామహాలక్ష్మి, వెంకట లక్ష్మి, పోసమ్మ, రాధిక తదితర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## విజయనగరం నియోజకవర్గ జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: విజయనగరం: జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి ఆధ్వర్యంలో దాసరి యోగేష్ సమక్షంలో 16వ డివిజన్ నుంచి పలువురు జనసేన పార్టీలో చేరారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశస్వి మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు మీ మీ డివిజన్లో ప్రతి ఒక్కరు బూత్ కమిటీ స్థాయి నుండి ఉమ్మడి జనసేన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు సాధనకే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి జనసేనలో చేరిన రైతులు

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి శ్రీకాళహస్తి మండలం, వాగవేడు పంచాయతీలోని వాగవేడు, వాగవేడు హరిజనవాడ నుండి 50 మంది రైతులు గురువారం జనసేనలో చేరారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా, శ్రీకాళహస్తి పట్టణంలోని నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అన్ని పార్టీలను చూసి విసిగిపోయి, జనసేన పార్టీ పైన, పవన్ కళ్యాణ్ పైన నమ్మకంతో, రైతు సౌభాగ్యాన్ని కోరే పవన్ కళ్యాణ్ వల్ల రైతులకు న్యాయం జరుగుతుందని ఆశతో చేరుతున్నట్టు తెలిపారు. చనిపోయిన ప్రతి రైతుకి సొంత డబ్బులు దానం చేసే పవన్ కళ్యాణ్ అధికారంలోకి వేస్తే ప్రభుత్వం సొమ్ముతో రైతులను ఆదుకుంటారనే నమ్మకంతో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కావలి శివకుమార్, కార్యదర్శి ధనయ్య, పట్టణ ఇంఛార్జి తోట గణేష్, నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.



## సుమన్ టీవీ నూతన బ్రాంచ్ ను ప్రారంబించిన గరికపాటి వెంకట్



శతఘ్ని న్యూస్: దర్శిలోని పొదిలి రోడ్డులో సుమన్ టీవీ నూతన బ్రాంచ్ ఓపెనింగ్ కి బ్రాంచ్ భాగస్వాములు ఎస్కే రసూల్, ఎస్కే ఫరూక్, జానీల ఆహ్వానం మేరకు సుమన్ టివి యాంకర్ రోషన్, సుమన్ టీవీ సి.ఓ, మరియు బ్రాంచ్ మేనేజర్ ఫణిలతో నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ రిబ్బన్ కట్ చేసిన దర్శి. ఈ కార్యక్రమంలో జనసేన – తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 16 ఫిబ్రవరి 2024







## గడగమ్మ పంచాయతీ గ్రామంలో నిమ్మల నిబ్రమ్ సుడిగాలి పర్యటన



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం: వీరఘట్టం మండలం, గడగమ్మ పంచాయతీ గ్రామంలో జనసేన నాయుకులు పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త ఎక్స్ జడ్పీటీసీ నిమ్మల నిబ్రమ్ సుడిగాలి పర్యటన చెయ్యడం జరిగింది. గడగమ్మ మహిళలు దాశబ్దాలుగా నీరు కోసం పడుతున్నటువంటి నీరు కష్టాలు చూసి నిబ్రమ్ చలించిపోయారు. ఈ గ్రామంలో మంచి నీరు కోసం సుమారు రెండు కిలోమీటర్లు రెల్లి తుప్పల్లులో ఏటి మధ్యలో నడుచుకొని వెళ్ళే దుస్థితి చుస్తే అసలు ప్రభుత్వం ఉందా స్థానిక యం యల్ ఏ గారు గ్రామ ప్రెసిడెంట్ ఏమి చేస్తున్నారు అని అన్నారు. మహిళలు వేసవికాలంలో వెళ్ళాలి అంటే యేటిలో ఉండే ఇసుకలో నడుచుకుంటూ వెళ్లడం వలన కాళ్ళు కాలే పరిస్థితి ఉంటుంది. అలానే వర్షకాలంలో నడవాలి అంటే బురదగా ఉండటం వల్లన ఇబ్బందిలు ఎలా ఎదురుకుంటున్నారో అర్ధం అవ్వుతుంది కనుక కచ్చితంగా జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఐనా తరువాత కచ్చితంగా ఈ గ్రామంలో నీరు సమస్య తీర్చే విధంగా మేము పని చేస్తాం కనుక కచ్చితంగా ఈ సారి వైస్సార్సీపీ ప్రభుత్వం పోవాలి ప్రజా ప్రభుత్వం జనసేన టీడీపీ ప్రభుత్వం రావాలి అని కోరుకుంటున్నాను అని నిమ్మల నిబ్రమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గెడగాం జనసేన నాయుకులు జనసైనికులు వీరమహిళలు జనసేన జానీ కర్నెన సాయి పవన్ చరణ్ మజ్జి శ్రీనివాస్ నాగరాజు పాల్గొన్నారు.

## టీ విత్ డాక్టర్ బాబు



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: టీ విత్ డాక్టర్ బాబు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాజోలు నియోజకవర్గం లక్కవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులను కలసి వారు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు కార్మికులని అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా వారితో మాట్లాడి గాజు గ్లాసులో టీ అందరికి ఇచ్చి భవన నిర్మాణ కార్మికుల యొక్క సమస్యలను తెలుసుకుంటూ ఈ ఐదేళ్ల ప్రభుత్వంలో భవన కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని లేబర్ సెస్ 2,500 కోట్లు దారి మళ్లించారని, కార్మికుల కుటుంబాలకు చెల్లించాల్సిన ప్రసూతి సహాయం, వివాహ బహుమతులు, సహజ మరణం, ప్రమాద బీమా లను, 1214 మెమో ద్వారా నిలుపుదల చేసి, భవన కార్మికులను ముంచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేసిన భవన కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధిస్తామని, భవన కార్మికులకు జగన్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజలకు తెలియచేస్తామని, భవన కార్మికులకు జనసేన పార్టీ అండగా ఉంటామని, డాక్టర్ రమేష్ బాబు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోదావరి జోన్ కో కన్వీనర్ పినిశెట్టి బుజ్జి, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు గుబ్బల ఫణికుమార్, జనసేన నాయకులు రావూరి నాగు, మల్కిపురం ఎంపీటీసీ జక్కంపూడి శ్రీదేవి శ్రీనివాస్, ఉండపల్లి అంజి, రాపాక సత్యనారాయణ, రాపాక మహేష్, మేడిచర్ల సత్య, మల్కిపురం మండల ఉపాధ్యక్షులు కుసుమ నాని, ముత్యాల జగదీష్, చేగొండి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.